**5వ పాఠం** **ఏప్రిల్ 24-30**

# వాగ్దాన సంబంధులైన పిల్లలు

**సబ్బాతు మధ్యాహ్నము** **ఏప్రిల్ 24**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది 15:1-3; యెషయ 25:8; 1కొరింథి 2:9; ప్రకటన 22:1-5; 1పేతురు 2:9; ఆది 11:4; 12:2.**

**కంఠతవచనం: "నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటివన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదా కాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను" (మత్త 28:20).**

ఒక తండ్రి తన 10 సం॥ల కుమార్తెతో సముద్ర తీరమున వారి సెలవులు గడుపుతున్నారు. ఒక దినమున సముద్రములోనికి ఈతకు వెళ్ళెను. వారిరువురు ఈత వచ్చినవారే. సముద్రపు ఒడ్డు నుండి నీటిలో కొంత దూరము ఈదుకుంటూ కలిసి వెళ్ళిన తరువాత వారిరువురు వేరైపోయారు. ఉధృతముగా వున్న సముద్రపు అలల వలన సముద్రములో చాలా దూరము వెళ్ళిపోతున్నారని తండ్రి గమనించి కుమార్తెను పిలిచి మేరీ నేను సహాయము తీసుకొనుటకు ఒడ్డుకు చేరుకుంటున్నాను. ఒకవేళ నీవు అలసిపోయిన యెడల వెల్లకిలా తిరుగు, ఆవిధముగా నీవు రోజంతా తేలుతూ ఉండవచ్చును. నిన్ను తీసుకొని వెళ్ళుటకు నేను తిరిగి వస్తాను అని చెప్పాడు.

చాలా సమయము గడిచిపోయిన తరువాత సముద్రములో ఆ బాలిక యొక్క జాడ తెలియక పడవలు తీసుకొని చాలామంది వెతకటం ఆరంభించారు. ఒక చిన్న బాలిక సముద్రములో తప్పిపోయిందనే వార్త విన్న వందలాది మంది ప్రజలు సముద్రపు ఒడ్డున గుమిగూడి ఆతృతతో వేచి చూస్తున్నారు. అయితే 4 గంటల తరువాత సముద్రపు ఒడ్డుకు చాలా దూరముగా ఆ బాలికను కనుగొన్నారు. తండ్రి చెప్పినట్లు ఆ బాలిక వెల్లకిలా తిరిగి ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతముగా నీటిపై తేలియాడుతూ ఉంది. ఆమెను రక్షించుటకు వెళ్ళిన వారు ఆ బాలికతో ఒడ్డుకు తిరిగి వచ్చినపుడు ఒడ్డున వేచియున్న ప్రజలు ఆనందబాష్పాలతో వారిని ఆహ్వానించారు. అందరూ ఇంతగా ఆందోళన చెందినప్పటికి ఆ బాలిక మాత్రము చాలా శాంతంగా ఉన్నది. వారందరు ఆందోళన చెందుట చూచి ఆమెకు కొంత వింతనిపించి ఈ విధముగా చెప్పింది. "నేను వెల్లకిలా తిరిగి రోజంతా తేలియాడుతూ ఈదుతూ ఉండవచ్చునియు, ఈలోగా నా తండ్రి తిరిగి వస్తానని చెప్పియున్నాడు కాబట్టి ఆయన తప్పక తన కొరకు వస్తాడని ఎరిగిదాననై ఈదుకుంటూ మరియు తేలియాడుతూ సమయము గడిపానని" చెప్పింది.

–హెచ్ ఎమ్ఎస్ రిచర్డ్సు, యేసు తిరిగి వచ్చేటపుడు వాయిస్ ఆఫ్ ప్రోఫసీ వార్తలు మార్చి 1949 పుట 51.

## ఈ వారం పాఠములోని ముఖ్యాంశములు

ప్రభువైన దేవుడు అబ్రాముకు తాను రక్షణ కవచమై యుంటానని ఎందుకు చెప్పెను? అబ్రహాము ద్వారా "భూమి మీద ఉన్న కుటుంబాలన్నియు ఏవిధంగా ఆశీర్వదింపబడుదురు? నిబంధనా వాగ్దానములన్నింటిలో ఏ వాగ్దానము గొప్పది?

– మే 1, సబ్బాతు దినమున ఈ వారము యొక్క పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **ఏప్రిల్ 25**

## నేను నీకు కేడెము

"ఇవి జరిగిన తరువాత యెహోవా వాక్యము అబ్రామునకు దర్శనమందు వచ్చి – అబ్రామా భయపడకుము. నేను నీకు కేడెము. నీ బహుమానము అత్యధికమగునని చెప్పెను" (ఆది 15:1).

**ఆది 15:1 చదువుడి. ఈ వర్తమానము ఏ సందర్భములో ఇవ్వబడినదో ఆలోచించుము. "అబ్రామా భయపడకుము' అని మొదటి విషయముగా యెహోవా ఎందుకు చెప్పెను? దేని విషయమై అబ్రామునకు భయము కలిగేది?**

----------------------------------------------

----------------------------------------------

"నేను నీకు కేడెము" అని అబ్రాముతో దేవుడు చెప్పడం ఆసక్తిని కలిగిస్తున్నది. వ్యక్తులను సూచించే సర్వ నామములను వాడుట వలన బాంధవ్యములో వ్యక్తిగత స్వభావమును అవి సూచించుచున్నవి. దేవుడు ఒక్కొక్క వ్యక్తితో వివరించుచున్నాడు.

దేవుని యొక్క పేరు "కేడెము" అని బైబిలులో మొదటిసారి ఇక్కడే కనిపిస్తున్నది. తనను తాను బహిరంగపర్చుకొనుటకు దేవుడు ఈ ఒక్కసారే ఆ పదమును ఉపయోగించెను. దేవుని గూర్చి మాట్లాడవలసి వచ్చినప్పుడు బైబిలు ఆ మాటను ఉపయోగించి యుండవచ్చును (ద్వితి 33:29; కీర్త 18:30; కీర్తన 84:11; 144:2). అయితే ఆయన స్వయంగా "నేను నీకు కేడెము" అని చెప్పడము కొంత విశేషముతో కూడినదై యున్నది.

**దేవుడు తాను ఒకరికి కేడెమునై యున్నానని చెప్పడములో అర్థము ఏమిటి? అది ఆనాడు అబ్రాముకు అర్థమైన రీతిలో నేడు అది మనకు అర్థమవుతుందా? ఆ వాగ్దానమును మనము కూడా స్వంతం చేసుకొనవచ్చునా? భౌతికముగా ఎటువంటి ఆపద కలుగదని దాని అర్థమా? ఏ రీతులలో దేవుడు ఒక కేడెముగా ఉంటాడు? ఆ రూపకమును ఏవిధముగా అర్థము చేసుకోగలము?**

----------------------------------------------

----------------------------------------------

క్రీస్తుకు మన యెడల ఉన్న ఆసక్తి ఏదో ఒక పద్ధతి లేనటువంటిదికాదు, ఒక తల్లి

తన బిడ్డయెడల ఉండే ఆసక్తికన్నా క్రీస్తుకు మన యెడల ఉండే ఆసక్తి బహుబలమైనది. మానవుడు ఎదుర్కొనే బాధలు అనగా విచారము అవమానము, నిందలు, దుర్భాషలు, అసహ్యము, తిరస్కారము మరియు మరణమును సహితము మన రక్షకుడు మానవుడుగా ఎదుర్కొని మనలను కొనుగోలు చేసియున్నాడు. భయముతో వణకుచున్న దేవుని బిడ్డా ఆయన నీ మీద తన దృష్టిని పెట్టియున్నాడు. మరియు దివారాత్రులు కావలి కాయుచున్నాడు. ఆయన సంరక్షణ క్రింద నిన్ను భద్రపరచుచున్నాడు. క్రీస్తు మన కొరకు మధ్యవర్తిత్వం జరుపుటకు మరణించుట ద్వారా మానవ స్వభావములో ఉన్న బలహీనత వలన పరలోకపు తండ్రి యొద్దకు వెళ్ళలేని మనకు ఒక మార్గమును ఏర్పరచెను" –ఎలెన్ జి వైట్, దేవుని యొక్క కుమారులు మరియు కుమార్తెలు, పుట 77.

**రొనాల్డో ప్రభువునందు విశ్వాసమున్న వానిగా కనిపించేవాడు ఒకసారి అకస్మాత్తుగా ఊహించని రీతిలో అతడు మరణించాడు. దేవుడతనికి కేడెముగా ఉండగా ఏమైంది? దేవుడు మనకు కేడెమునైయున్నాడనే విషయములో వేరే విధంగా అర్థము చేసుకోవాలా? వివరించండి. మనలను దేనినుండి కాపాడుటకు కేడెముగా ఉంటానని వాగ్దానము చేసెను? (1కొరింథి 10:13) చూడుడి.**

## సోమవారం ఏప్రిల్ 26

## మెస్సియాను గూర్చిన వాగ్దానము : భాగము-1

"భూమి యొక్క వంశములన్నియు నీ మూలముగాను, నీ సంతానము మూలముగాను ఆశీర్వదించబడును" (ఆది 28:14).

"మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రహాము యొక్క సంతానమై యుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు" (గలతీ 3:29).

భూమి యొక్క సమస్త వంశములు నీ మూలముగాను నీ సంతానము మూలముగాను ఆశీర్వదింపబడునని అబ్రహాముతో దేవుడు ఒక్కసారి కన్నా ఎక్కువసార్లు చెప్పియున్నాడు (ఆది 12:3; 18:18; 22:18 చూడుడి). ఈ అద్భుతమైన నిబంధన వాగ్దానము అన్ని వాగ్దానములకన్నా అతి ప్రాముఖ్యమైనది. శాశ్వతమైనది. మరియు ఇతరులందరిని విలువైన వారుగా చేసేది కాబట్టి తిరిగి చెప్పడం జరిగింది. ఒక విధముగా చెప్పాలంటే యూదయ దేశము ఒకటి స్థాపింపబడుతుందనియు, దాని ద్వారా ప్రభువైన దేవుడు భూమి మీద ఉన్న అన్ని కుటుంబముల వారికి నిజమైన దేవుని గూర్చి, ఆయన రక్షణ ప్రణాళికను గూర్చి బోధించనైయున్నాడనే వాగ్దానమైయున్నది. అయితే భూమి మీద ఉన్న అన్ని కుటుంబముల వారికి వారి పాపములనిమిత్తమై సిలువ మీద చెల్లించనైయున్నవాడు అబ్రహాము సంతానము నుండి రాబోవు యేసుక్రీస్తులోనే ఈ వాగ్దానము యొక్క సంపూర్ణ నెరవేర్పు సంభవిస్తుందని ఇది తెలియజేయుచున్నది.

**జలప్రళయముతో మరొకసారి ఈ లోకమును నాశనము చేయబోవుట లేదని**

**జలప్రళయము తరువాత ప్రభువైన దేవుడు చేసిన నిబంధన వాగ్దానమును గూర్చి ఆలోచించండి. యేసునందు విమోచన కలుగబోవుచున్నది అనే వాగ్దానము లేని యెడల ఈ నిబంధన వాగ్దానము వలన కలిగే మేలు ఏమిటి? క్రీస్తునందు నిత్యజీవము కలుగుతుందనే వాగ్దానము లేనిచో దేవుడు చేసే ఏ వాగ్దానాల వలనైనను కలిగే మేలు ఏమిటి?**

-----------------------------------------------

-----------------------------------------------

**యేసు ద్వారా అబ్రహామునందు భూమి మీద ఉన్న అన్ని కుటుంబములు ఆశీర్వదింపబడును అనే భావమును మీరు ఏవిధముగా అర్థము చేసుకుంటారు? దాని భావమేమైయున్నది?**

-----------------------------------------------

-----------------------------------------------

దేవుడు చేసిన వాగ్దానములన్నిటికన్నా లోకరక్షకుని గూర్చి చేసిన నిబంధన వాగ్దానము చాలా ఘనమైనది. నిబంధనలోని బాధ్యతలను విమోచకుడు తానే స్వయముగా నెరవేర్చనైయుండగా, దానికి సంబంధించిన అన్ని వాగ్దానములు నెరవేరనైయున్నవి. యూదుడేమి లేక అన్యుడేమి ఆయనతో కలిసిపోయిన వారందరు అబ్రహాము యొక్క నిజమైన కుటుంబముగా పరిగణింపబడుటయే గాక పాపము, బాధలు ఎన్నడు తిరిగి రానటువంటి పాప రహిత వాతావరణములో నిత్యజీవమునకు సంబంధించిన వాగ్దానమునకు కూడా వారసులవుతారు (గలతి 3:8,9, 27-29) దీనికన్నా వేరొక మంచి వాగ్దానము ఉంటుందని అనుకొనగలరా?

**మనలను ఎంతగానో ఆకర్షించే పాపము మరియు వేదనలు లేనట్టి లోకములో నిత్యజీవమును గూర్చిన వాగ్దానము ఏమైయుంటుంది? అనగా మనము పూర్వము అటువంటి లోకమునకు చెందిన వారముగా సృజింపబడినాము కావున దాని కొరకు ఎదురుచూస్తున్నామా? అలా చూచుట ద్వారా మన మౌలిక స్వభావమని గుర్తిస్తున్నామా?**

**మంగళవారం** **ఏప్రిల్ 27**

**మెస్సీయాను గూర్చిన వాగ్దానము : భాగము-2**

నిజమైన ఆనందమును అనుభవించాలంటే మనలో నుండి మనము వెలుపలికి వచ్చి చాలా సుదూర దేశానికి ప్రయాణము చేయవలసియున్నాము - థామస్ బ్రౌని

**1600 సం॥లో ఒక దృష్టాంతముగా చెప్పబడిన పై మాటలను చూడుడి. వాటితో మీరు అంగీకరిస్తున్నారా? లేక విబేధించుచున్నారా? ఈ సందర్భముగా 1థెస్సలో 4:16-18; ప్రకటన 3:12 చదవండి.**

మానవుని పరిస్థితిని గూర్చి అగస్టీన్ వ్రాస్తూ "ఈ మన జీవితాలు ఎంతో గొప్ప

చెడుతనముతో నిండియున్నప్పటికి ఈ జీవితము సరిగానే ఉన్నది. జీవితమంటే దాని ఆరంభమునుండి మనుష్య జాతి ఈ విధముగానే అనిత్యమైన జాతిగా నిందించబడి యున్నదనే వాస్తవమునకు అది సాక్ష్యమిచ్చుచున్నది. అజ్ఞానమనే భయంకరమైన నరకమునుండి అన్ని అపరాధములు ప్రవహించుచు మరియు ఆదాము యొక్క కుమారులను చీకటియైన గుండం చుట్టు ముట్టుట వలన ఏ ఒక్కరూ కూడా భయములు, కన్నీళ్ళు కష్టాలు పడకుండా తప్పించుకొనే పరిస్థితిలో లేరని ముందుగా ఆలోచించండి. తరువాత వ్యర్థమైనవి, విషపూరితమైనవి మరియు హృదయవేదనలు, శ్రమలు, దుఃఖములు, భయములు పుట్టించు వాటి యెడల మనకున్న ప్రేమను గురించి ఆలోచించండి. అనైక్యము, పోరాటము, యుద్ధములయందు మనము పొందే పిచ్చి ఆనందము గూర్చి ఆలోచించుడి. ఇంకా దగా చేయుట, దొంగిలించుట, కపటము గర్వము, అసూయ, కోరిక, ఖూనీ చేయుట, క్రూరత్వము, అసభ్యముగా ప్రవర్తించుట, అన్యాయము, దురాశ, కామవాంఛ, అపవిత్రమైన వాటి యెడల ఉండే సిగ్గులేని ఉద్రేకం, జారత్వము, వ్యభిచారము, వివాహము చేసుకొనకూడని వారితో వ్యభిచరించుట, అస్వాభావికమైన పాపములు, స్త్రీని చెరపట్టుట, లెక్కింపజాలనన్ని అసహ్యమైన అలవాట్లు, మతానికి వ్యతిరేకమైన పాపములు దేవదూషణ, మత భ్రష్టత్వము, ప్రమాణము చేసి అబద్దము చెప్పుట, పొరుగువారి యెడల అన్యాయముగా ప్రవర్తించుట, మోసము, అబద్ధ సాక్ష్యము, ఆస్తులను మనుష్యులను ధ్వంసము చేయుట, న్యాయస్థానములో అన్యాయపు తీర్పులు ఇచ్చుట. ఇంకా చెప్పశక్యము కాని రోగములు, దౌర్భాగ్యపు వ్యసనాలతో లోకము నిండియున్నను పైన పేర్కొనబడిన వాటన్నింటిని ఏమాత్రము లెక్కచేయక విడిచిపెట్టి వేయబడుచున్న లోకమిది. అగస్టీన్ ఆఫ్ హిప్పో, దేవుని పట్టణము (సిటీ ఆఫ్ గాడ్) న్యూయార్క్, డబుల్ డె అండ్ కంపెనీ 1958) పుట 519.

అగస్టీన్ చెప్పిన విషయాలు నేటి నవీన పట్టణాలన్నింటికి వర్తిస్తాయి. నేటికి అన్వర్తించే విషయాలైనప్పటికి లోకము ఈ విధముగా ఉన్నదని అతడు 1500 సం॥లకు ముందే వ్రాసియున్నాడు. మానవజాతిలో ఎటువంటి మార్పులేదు. అందుచేతనే ప్రజలు తప్పించుకొనే మార్గమును కోరుచున్నారు.

ఇప్పటి పరిస్థితి ఎంత ఆందోళనకరముగా ఉన్నప్పటికి, యేసుక్రీస్తు యొక్క జీవితము, మరణము, పునరుత్థానము ద్వారా దేవుడు చేసిన దానిని బట్టి మన భవిష్యత్తు ఆశాజనకముగానే ఉన్నది. అబ్రాహాముతో దేవుడు చేసిన నిబంధన వాగ్దానము అతని సంతానము ద్వారా నెరవేరనైయున్నది. అప్పుడు భూమి మీద ఉన్న అన్ని కుటుంబాలు ఆశీర్వదింపబడును.

**అగస్టీన్ వ్రాసిన నేటి లోక పరిస్థితులను గూర్చి ఆలోచించండి. అదే సమయములో యేసుక్రీస్తును గూర్చి దేవుని వాగ్దానమును యెష 25:8; 1కొరింథి 2:9; ప్రకటన 22:2-5 వంటి వాక్యాలు చదవండి.,ధ్యానించండి.**

బుధవారం ఏప్రిల్ 28

## బలము గల గొప్ప జనము

భూమిమీద ఉన్న అన్ని కుటుంబాలు అబ్రహామునందు ఆశీర్వదింపబడుదురని దేవుడు అతనికి వాగ్దానము చేయుటయేగాక; "అబ్రహాము నిశ్చయముగా బలముగల గొప్ప జనమగునని" కూడా చెప్పెను (ఆది 18:18; 12:2; ఆది 46:3 చూడుడి). అబ్రహాముకు ఆ సమయములో కనీసము ఒక్క కుమారుడు కూడా లేని పరిస్థితిలో ఆ రెండు విషయాలను గూర్చి దేవుడు వాగ్దానము చేసెను.

అబ్రహాము జీవించియుండగా ఈ వాగ్దానము పరిపూర్ణముగా నెరవేరలేదు. చివరికి ఇస్సాకు, యాకోబుకాలములో కూడా అది పూర్తిగా నెరవేరలేదు. ఐగుప్తులో ఆ వాగ్దానము నెరవేరబోవుచున్నదని యాకోబుకు దేవుడు మరొకసారి పునరుచ్ఛరించాడు (ఆది 46:3). అయితే యాకోబు కూడా ఆ నెరవేర్పును చూడలేదు. చివరకు ఆ వాగ్దానము నెరవేరినది.

**అబ్రహాము సంతానము నుండి ఒక ప్రత్యేక జనాంగమును (దేశమును) దేవుడు ఎందుకు చేయాలనుకున్నాడు? ఒక ప్రత్యేకమైన భాషకు సంప్రదాయమునకు చెందిన వేరొక దేశమును (ఉన్న వాటికి వేరుగా) తయారు చేయాలని దేవుడు కోరియున్నాడు? ఈ దేశము ఏ లక్ష్యమును నెరవేర్చవలసియున్నారు? నిర్గ 19:5,6; యెషయా 60:1-3; దినవృ 4:68 చదివి మీ జవాబును ఈ క్రింద వ్రాయండి.**

---------------------------------------------

---------------------------------------------

ఈ లోకములో ఉన్న జనులను తనవైపు ఆకర్షించుకోవాలని దేవుని లక్ష్యమైయున్నట్లు పరిశుద్ధ లేఖనములు తెలియజేయుచున్నవి. ఆయనను గూర్చి ఇశ్రాయేలు సాక్ష్యమివ్వవలసియుంది. ఆ ప్రత్యేక జనాంగము సంతోషముగను, ఆరోగ్యముగను మరియు పరిశుద్ధమైనదిగాను ఉండాలని ఆయన కోరుకున్నాడు. సృష్టికర్తయైన దేవునికి విధేయత చూపుట ద్వారా కలుగు దీవెనలను వారు ఇతరులకు చూపించవలసియున్నారు. అప్పుడు లోకములోని జనాంగములు నిజ దేవుని వైపు ఆకర్షితులై ఆయనను ఆరాధిస్తారని కోరుకున్నాడు. (యెషయా 56:7) ఇశ్రాయేలు మధ్యన నివసించు దేవుడు మరియు లోక రక్షకుడైన మెస్సీయా వైపు మానవుల యొక్క దృష్టిపడుతుందని ఆయన ఉద్దేశమైయున్నది.

దేవుడు వారికి నిర్ణయించిన భూభాగమునంతటిని ఇశ్రాయేలు స్వాధీనపర్చుకొనవలసియుంది. నిజమైన దేవునికి చెందవలసిన ఆరాధనను తిరస్కరించిన ఆ జనములకు ఉద్వాసన పలక వలసియున్నది. ఇశ్రాయేలు ద్వారా దేవుని యొక్క స్వభావమును బయలుపర్చుట ద్వారా లోక ప్రజలు ఆయన చెంతకు ఆకర్షింప బడవలసియున్నారని దేవుని యొక్క ప్రణాళికయైయున్నది. సువార్త ఆహ్వానమును లోకమంతటికి అందించవలసియుంది. క్రీస్తు చేసిన బలియాగమును గూర్చిలోకమునకు

బోధించుట ద్వారా లోకస్తులు ఆయన వైపు చూచి జీవించుటకు సహాయపడాలి" – ఎలెన్ జి వైట్, క్రీస్తు యొక్క ఉపమాన పాఠములు, పుట 290.

**ఇశ్రాయేలు జనాంగము ద్వారా దేవుడు ఏమి చేయాలని కోరియున్నాడో దానినే మన సంఘము ద్వారా చేయాలని కోరుచున్నట్లు నీకు కనిపిస్తుందా? ఈ రెండింటి మధ్య ఉన్న సారూప్యమేమిటి? (1పేతురు 2:9 చదువుడి).**

గురువారం ఏప్రిల్ 29

## నీ నామమును గొప్ప చేయుదును

**"నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును. నీవు ఆశీర్వాదముగా నుందువు" (ఆది 12:2).**

**ఆది 12:2లో దేవుడు అబ్రహాము యొక్క నామమును గొప్ప చేయుదును అనగా పేరు మోసిన వానిగా చేయుదునని వాగ్దానము చేసెను. అతడు ఎంత విధేయుడైన మరియు విశ్వాసియైన అందరివలె అతడు కూడా పాపియే కదా! మరి దేవుడెందుకతడిని గొప్ప చేయుదుననుకొనెను? గొప్ప పేరుకు ఎవరు అర్హులు? (రోమా 4:1-5, యాకోబు 2o21-24) అబ్రాముకు వ్యక్తిగతముగా మేలు చేయుటకు అతనిని దేవుడు గొప్ప చేసియున్నాడా? లేక దానికి మించిన దానిని దేనికైనా అది సూచించుచున్నదా? వివరించుము.**

-----------------------------------------------

-----------------------------------------------

**ఆది 11:4తో ఆది 12:2 పోల్చి చూడుము. ఈ రెండు వాక్యాలతో వివరించిన భావముల మధ్య ఉన్న పెద్ద తేడా ఏమిటి? ఏవిధముగా ఒకటి క్రియల మూలమున రక్షణ కలుగునని సూచించుచున్నది.**

ఏది ఏమైనను రక్షణ ప్రణాళిక మన పక్షమున క్రీస్తు చేసిన కార్యము మీదనే ఆధారపడియుంది. దేవుని కృపను పొందే వారముగా మనము కూడా అందులో కలుపబడియున్నాము. అందులో మనము నెరవేర్చవలసిన పాత్ర కూడా ఉన్నది. ఇక్కడ మనము తీసుకునే స్వేచ్ఛా నిర్ణయము ప్రాముఖ్యముగా కనబడుతుంది. మనలోను మరియు మన ద్వారా క్రీస్తుకును మరియు సాతానుకు మధ్య జరుగుచున్న పోరాటము అనాది నుండి జరుగుచునే యుంది. ఈ పోరాటములో మనకేమి సంభవించనైయున్నదో దేవదూతలు ఎదురు చూచుచున్నారు (1కొరింథి 4:9) ఆ విధంగా మనమేమి చేసిన ఏమి చెప్పిన లేక మనమేమైయున్నను అది మన పరిధిలో తప్ప విశ్వమంతటి మీద ప్రభావము చూపదు. మనము దేవునికి మహిమను తేవచ్చును లేక ఆయన నామమునకు అపకీర్తినైనా తేగలము. అబ్రాహాముతో దేవుడు నీ నామమును గొప్ప చేసెదను" అని చెప్పినప్పుడు మనము ఊహించుకొనేటట్లు లోకములో ఏదో గొప్పవాడుగా

పరిగణింపబడును అనే అర్ధము కాకుండా దేవుని దృష్టిలో అతడు మంచి విశ్వాసిగా ఆయన యెడల వినయవిధేయతలు కనుపర్చే వ్యక్తిగా చేయుట ద్వారా ఈ లోకములో గౌరవము పొందే వ్యక్తికి ఉండవలసిన ప్రవర్తన కలిగియుంటాడని దేవుని యొక్క ఉద్దేశమైయుంది. ఆవిధంగా జరిగినప్పుడు ఆయన దృష్టిలో గొప్ప చేయబడినవానిగా గుర్తింపు పొందుతాడు.

**కొంతమంది నటీనటులు, రాజకీయవేత్తలు, కళాకారులు, ధనవంతులు లేక ఎవరైనను గొప్ప పేరున్న వారిని ఈ లోకములో నేడు మనము చూస్తున్నాం. పైన పేర్కొనబడిన గొప్ప పేరు మోసిన వారుగా చేసినది ఏమిటి? దానితో అబ్రహామునకున్న గొప్ప తనమును గూర్చి పోల్చి చూడండి. లోకము దృష్టిలో గొప్పతనమును గూర్చి ఉన్న వక్ర అభిప్రాయమును ఇది ఏవిధంగా చూపుతుంది? లోక సంబంధమైన వైఖరి, గొప్పతనము గూర్చి మనకున్న అభిప్రాయమెట్టిది?**

శుక్రవారం ఏప్రిల్ 30

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్ "పితరులు మరియు ప్రవక్తలు" అనే పుస్తకమునుండి "కానానులో అబ్రహాము" పుటలు 132–144 మరియు విశ్వాసమునకు పరీక్ష పుటలు 145–155 చదువుడి.

"అబ్రాహాముకు పెట్టిన పరీక్ష చిన్న విషయమేమీ కాదు మరియు అతడు చేయవలసిన త్యాగము కూడా చిన్నదేమీకాదు. అయితే అతడు దేవునికి విధేయత చూపించాలనే విషయములో వెనుకాడలేదు. వాగ్దానభూమిని గురించి అతడేమీ ప్రశ్నించలేదు. దేవుడు మాట్లాడాడు మరియు ఆయన సేవకుడు విన్నాడు. అదే వారిరువురి మధ్య జరిగినది. దేవుడు అతడిని ఎక్కడ ఉండమని చెప్పాడో ఆ స్థలమే అతనికి భూమి మీద సంతోషమును కలుగజేసేదైయున్నది" –ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు పుట 126.

అబ్రాహాము కానానులో ప్రవేశించినపుడు దేవుడతనికి ప్రత్యక్షమై తన సంతానమునకు ఇవ్వబోయే దేశమంతట అతడు యాత్రికుడుగా ప్రయాణిస్తూ వేర్వేరు చోట్ల నివసించవలసిందే. ఈ వాగ్దానమును దేవుడు అనేకసార్లు మరలా మరలా చెప్పుచున్నాడు (ఆది 12:7). ఈ క్రింది వాక్యాలను చూడుడి (ఆది 13:14, 15, 17; 15:13, 16, 18; ఆది 17:8; 28:13,15; ఆది 35:12) 400 సం॥ల తరువాత ఆ వాగ్దానము నెరవేరినపుడు (ఆది 15:13, 15) దేవుడు మోషేతో ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి వెలుపలికి తీసుకొని వచ్చి వారిని పాలు తేనెలు ప్రవహించు దేశములోనికి తీసుకొని వెళ్ళమని చెప్పెను (నిర్గమ 3:8, 17; నిర్గమ 6:8) దేవుడు అదే వాగ్దానమును యెహోషువాకు మరలా చెప్పాడు. (యెహోషువ 1:3 మరియు అది దావీదు దినములలో

చాలా పూర్తిగా కాకపోయినను చాలావరకు నెరవేరెను (ఆది 15:18–21; 2సమూ 8:1–14; 1రాజులు 4:21; 1దినవృత్తా 19:1–19).

ఇప్పుడు హెబ్రీ 11:9, 10, 13–16 చదువుడి. దేవుని యొక్క విమోచన జనాంగము చివరికి ఆ వాగ్దానము ప్రకారము ఆ దేశమును స్వతంత్రించుకొనిన విధానమును ఒక చిహ్నముగా అబ్రహాముతో పాటు విశ్వాసులైన ఇతర పితరులు కానాను దేశమును చూసారు. పాపము ప్రతిచోట ఉన్న పరిస్థితులలో శాశ్వతముగా గృహములు నిర్మించుకునే అవకాశములేదు. ఏదో కొద్దిసేపు కనబడి అంతలోనే మాయమైపోయే పొగమంచు వలె జీవితము వేగముగా అంతమైపోతుంది (యాకోబు 4:14) అబ్రహాము యొక్క ఆత్మీయ సంతానముగా మనము కూడా, ఇక్కడ మనకు శాశ్వతముగా నివాసముండే నగరము ఒకటి లేదనియు అదే సమయములో రాబోవు యొక్క పట్టణము కొరకు వేచియున్నామని మనము కూడా గుర్తించవలసియున్నాము (హెబ్రి 13:14) పాడైపోయే, మార్పు చెందే ఈ లోకములో మనము క్రీస్తుతో ఉన్నచో మన భవిష్యత్తు స్థిరముగా ఉంటుంది.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. మన వ్యక్తిగతమైన క్రైస్తవానుభవములో నూతన భూమిని గూర్చి దేవుని వాగ్దానము ఎట్టి ప్రభావము చూపుతుంది? (మత్త 5:5; 2కొరింథి 4:17,18; ప్రక 21:9,10; ప్రకటన 22:17 పోల్చి చూడుడి).

2. “దైవ లక్ష్యము నెరవేరునట్లు సహకారం అందిస్తూ దేవుని ఆజ్ఞలను గైకొనినచో దానివలన వచ్చే ఫలితము నిజమైన గొప్పతనమునకు నిదర్శనము” ఎస్‌డిఎ బైబిలు వ్యాఖ్యానము సంపుటి 1, పుట 293, దీని భావమేమి?

## పాఠము యొక్క సారాంశము

విశ్వాసికి వాగ్దానము ఎంతో విలువైనది. అది నెరవేరునా? అవసరమైతే అవును అనే జవాబునిస్తుంది.